


# ఘనంగా ఛాంబర్ ఆఫ్ కామర్స్ 23వ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం

## తొర్రూరు పట్టణ అభివృద్ధికి తొమ్మిదిన్నర కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు చేపట్టాం..

- సిడిఎఫ్ టెండర్ అగ్రిమెంట్ అయి ఆగిపోయిన 10లక్షలతో పాటు మున్సిపల్ నుంచి 15లక్షలు త్వరలో అందజేస్తాం..
- ఛాంబర్ ప్రతినిధులు పట్టణాభివృద్ధికి సంప్రదిస్తే సీఎం సహకారంతో తొర్రూర్ పట్టణాన్ని జిల్లా స్థాయిగా ఎదిగేందుకు అన్ని హంగులతో అభివృద్ధి చేస్తాం..
- పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి

➤ వివరాలు 02లో..





www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

మంగళవారం 12, నవంబర్ 2024 పేజీలు: 04


# ప్రజా ప్రభుత్వంలో రైతు సంక్షేమానికే అధిక ప్రాధాన్యత

- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు, నవంబర్ 11:

పెద్దవంగర మండలం చిన్న వంగర గ్రామం ఎల్బీ తండా పరిసరాలలో వాసవి కాటన్ ఇండస్ట్రీస్‌లో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో పత్తి కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించిన పాలకుర్తి నియోజకవర్గ మామిడాల యశస్విని రెడ్డి ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పత్తి తేమ 8శాతం నుంచి 12శాతం లోపు ఉంటే ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర లభిస్తుందని చెప్పారు. రైతులు నిబంధనలు పాటించాలని కోరారు. రైతులు దళారుల చేతిలో మోసపోకుండా మిగతా 2లో..



# 10వ జోనల్ స్థాయి క్రీడలు ప్రారంభించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ



అచ్చంపేట, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి)-ఆర్.భరత్ నవంబర్ 11:

నాగర్ కర్నూలు జిల్లా లింగాల మండల కేంద్రంలో తెలంగాణ సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల బాలుర పాఠశాల యందు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాల నుండి 13 సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాల క్రీడాకారులకు పదోవ జోనల్ స్థాయి క్రీడ గవర్నమెంట్ ను అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుల వంశీకృష్ణ ముఖ్య మిగతా 2లో..





# ఆంధ్ర ప్రాంత ఉద్యోగులను వెంటనే రిలీవ్ చేయాలి

- నిబంధనలకు విరుద్ధంగా పాలమూరులో 11 ఏళ్లుగా విధులు
- రేపటిలోగా రిలీవ్ చేయకుంటే చీఫ్ సెక్రటరీని కలిసి ఫిర్యాదు చేస్తాం..
- బిసి పొలిటికల్ జెఎసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్

2లో





# ఘనంగా ఛాంబర్ ఆఫ్ కామర్స్ 23వ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం



**తొర్రూర్, (నేటి ఫోకస్ న్యూస్)-నవంబర్ 11:**

పట్టణ కేంద్రంలోని మహబూబాబాద్ రోడ్‌లో గల ఆర్ఎస్ లక్ష్మి గార్డెన్‌లో చాంబర్ ఆఫ్ కామర్స్ 23వ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం ఉత్సవ కార్యక్రమం చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు మచ్చ సురేష్ అధ్యక్షతన జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు హనుమాండ్ల యశస్విని రెడ్డి, విశిష్ట అతిథులు మున్సిపాలిటీ చైర్మన్ మంగళంపల్లి రామచంద్రయ్య, పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, వైస్ చైర్మన్ జినుగా సురేందర్ రెడ్డి వరంగల్ జిల్లా చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రధాన కార్యదర్శి శ్రీ వేద ప్రకాష్‌లతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వరంగల్ జిల్లా చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రధాన కార్యదర్శి శ్రీ వేద ప్రకాష్ నూతనంగా ఎన్నికైన చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు మచ్చ సురేష్, ప్రధాన కార్యదర్శి తల్లాడ హీరాధర్, కోశాధికారి చిదురాల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు పెరుమాండ్ల చక్రపాణి, చలువాది సత్యనారాయణ, సంయుక్త కార్యదర్శులు గంజి ప్రసాద్ రెడ్డి, రేవూరి శ్రీధర్, గుండా శ్రవణ్ తదితరుల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు మచ్చ సురేష్ మాట్లాడుతూ.. చాంబర్ ప్రతినిధిగా రెండోసారి నన్ను గెలిపించి నాపై పెట్టుకున్న మీ నమ్మకాన్ని విశ్వాసాన్ని వమ్ము చేయకుండా చాంబర్ అభివృద్ధికై నిరంతరం పాటు పడతానని ఏ సమస్యతో ఎవరు వచ్చినా కూడా ఉమ్మడి సమన్వయంతో నిర్ణయం తీసుకుని సమస్యను పరిష్కరించే విధంగా పనిచేస్తానని అన్నారు. అంతేకాకుండా ఈ కార్యక్రమానికి పిలవగానే వచ్చి సహకరించిన ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డికి గెలిపించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని తెలిపారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గెలుపు కొరకు పట్టణ వ్యాపారస్తులు కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. ఎంతోమంది సీనియర్లు పనిచేయడం వల్లే చాంబర్ అభివృద్ధి చెందిందని వారు లేనిదే ఈ రోజు ఈ పదవి లేదన్నారు. వారి సలహాలు సూచనలతోనే గతంలో అధ్యక్షునిగా పనిచేశానని, మళ్లీ ఈసారి కూడా అధ్యక్షునిగా ఎన్నిక కావడం నా కెంతో సంతోషాన్నిచ్చిందని వారి సహకారం మరువలేనిదని ఈసారి కూడా వారి సూచనలు సలహాలతోనే మరింత రెట్టింపైన ఉత్సాహంతో చాంబర్ అభివృద్ధికై పాటుపడుతూ సమస్యలను పరిష్కరిస్తూ అందరిని కలుపుకొని పోతామన్నారు. రాజకీయాలకతీతంగా మీకు అందుబాటులో ఉంటామని మీ సహాయ సహకారాలు అందించాలని, గతంలో సిడిఎఫ్ టెండర్ అగ్రిమెంట్ అయి ఆగిపోయిన పది లక్షల రూపాయలతో పాటు మున్సిపల్ శాఖ నుండి మరో 15లక్షలు ఇప్పించాలని ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని కోరగా వారు సానుకూలంగా స్పందించి త్వరలో అందజేస్తామని వేదిక ద్వారా ప్రకటించారు .. అనంతరం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ...తొర్రూర్ పట్టణాన్ని అభివృద్ధి చేసేందుకు తొమ్మిదిన్నర కోట్లతో అండర్ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు చేపట్టామని అన్నారు.. అంతేకాకుండా ఎవరెన్ని ఇబ్బందులు పెట్టినా జెనికేది లేదని పట్టణానికి సబ్ రిజిస్టర్ ఆఫీస్, ఎస్టిఓ ఆఫీస్, ఫైర్ స్టేషన్ లను తెచ్చేందుకు కృషి చేస్తున్నామని అవి సీఎం పరిశీలనలో ఉన్నాయని గుర్తు చేశారు. వ్యాపారస్తులు వ్యాపారాల్లో ఎదగాలని కొత్త కొత్త వ్యాపారాలు నిర్వహించేందుకు ముందుకు రావాలని పట్టణాభివృద్ధిలో వ్యాపారులు ఎవరు వచ్చినా కూడా వారికి సహకరించేందుకు సిద్ధంగా ఉన్నానని ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లి ఎక్కువ నిధులు వచ్చేలా కృషి చేస్తానని అన్నారు. అంతే కాకుండా ఎక్కువ మందికి ఉపాధి చూపించే పారిశ్రామిక రంగం అప్పుల నష్టాల ఊబిలో చిక్కుకోకుండా ప్రభుత్వం ఊతమిచ్చేలా చూస్తుందన్నారు. రాష్ట్రంలో పారిశ్రామిక వికాసానికి ప్రభుత్వం తీసుకొచ్చే మెరుగైన విధానాలకు సహకరించాలని వ్యాపారస్తులను కోరారు. చమరఫ్ కామర్స్ ప్రతినిధులు ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డిని గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో చాంబర్ ఎన్నికల పరిశీలకులు పంజాల ఉపేందర్, గుండాల నరసయ్య, రేగూరి నర్సయ్య, వజినపెల్లి అనిల్, తదితర వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

# 10వ జోనల్ స్థాయి క్రీడలు ప్రారంభించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ

(మొదటిపేజీ తరువాయి..)

అతిథిగా పాల్గొని క్రీడలను ప్రారంభించడం జరిగినది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం క్రీడాకారుల అభివృద్ధికి తోడ్పాటు నొస్తుందని అదేవిధంగా క్రీడాభివృద్ధికి కట్టుబడి ఉండి అధిక నిధులు క్రీడా శాఖ కేటాయిస్తుందని తెలియజేశారు క్రీడాకారులు విద్యార్థులు క్రీడాస్ఫూర్తితో ఆటల్లో రాణించే తమ లక్ష్యాన్ని చేరి రాష్ట్ర మరియు నేషనల్ స్థాయికి వెళ్లే విధంగా ఆట ప్రదర్శనలు చేయాలని సూచించారు క్రీడల్లో రాణించే విద్యార్థులు విద్యతో పాటు ఇతర రంగాల్లో కూడా ముందుంటారని తెలియజేశారు మన నల్లమల్ల ప్రాంతా వాసే నల్లమల్ల ముద్దుబిడ్డ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి క్రీడా రంగానికి ఎక్కువ ప్రధాన ప్రధానత ఇస్తున్నారని తెలియజేశారు. అదేవిధంగా జోనల్ స్థాయి క్రీడాన్ని ప్రారంభించి క్రీడాజ్యోతి వెలిగించడం జరిగినది అదేవిధంగా సాంఘిక సంక్షేమ శాఖ లోగో జెండాతోపాటు, క్రీడా జెండాను ఒలంపిక్ జండా ఎగరవేయడం జరిగినది. అదేవిధంగా క్రీడాకారుల నుంచి గౌరవ వందనం స్వీకరించడం జరిగినది . ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ మరియు సిబ్బంది పిడీలు పీటీలు విద్యార్థులు అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.







### పజా ప్రభుత్వంలో రైతు సంక్షేమానికే

# అధిక ప్రాధాన్యత

(మొదటిపేజీ తరువాయి..)

పత్తిని సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని కోరారు. ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధరను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ముద్దసాని సురేష్, ఉపాధ్యక్షులు రంగు మురళి గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, తోర్రుర్ మార్కెట్ వైస్ చైర్మన్ భట్టు నాయక్, డైరెక్టర్ లు, వాసవి ఇండస్ట్రీస్ యాజమాన్యం, మండల యూత్ నాయకులు ఏఎంసి బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్ర ప్రాంత ఉద్యోగులను వెంటనే రిలీవ్ చేయాలి

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అధికారికంగా కేటాయించబడినప్పటికీ కొంతమంది ఎక్సైజ్ కానిస్టేబుళ్లు ఇంకా మహబూబ్‌నగర్ జిల్లాలోనే కొనసాగుతున్నారని, వారిని తక్షణమే రిలీవ్ చేయాలని బిసి పొలిటికల్ జెఎసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, జిల్లా ఎక్సైజ్ అధికారి కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. అనంతరం రాచాల మీడియాతో మాట్లాడుతూ.. కె.రామచంద్ర (కర్నూలు ఆంధ్ర ప్రదేశ్), కె.వేణుగోపాల్ (కర్నూలు ఆంధ్ర ప్రదేశ్), కె.వెంకటేశులు (అనంతపురం ఆంధ్ర ప్రదేశ్), కె సూర్యనారాయణ (కర్నూలు ఆంధ్ర ప్రదేశ్) ఆర్.నర్సింహ (నల్గొండ తెలంగాణ) లను 11 జనవరి2013న మహబూబ్‌నగర్ జిల్లా నుండి అధికారికంగా రిలీవ్ చేసి, ఆంధ్రప్రదేశ్‌లోని వారి సంబంధిత అధికారులకు నివేదించమని ఆదేశించినప్పటికీ, కొంతమంది అధికారులు రిలీవింగ్ ప్రక్రియను ఆలస్యం చేశారని అవేదన వ్యక్తం చేశారు. ఈ కానిస్టేబుళ్ల కొనసాగింపు తెలంగాణ రాష్ట్ర సిబ్బందికి సరైన ఉపాధి, సీనియారిటీ ప్రయోజనాలకు ఆటంకం కలిగించిందని, బాధిత తెలంగాణ ఉద్యోగులు లేవనెత్తిన అభ్యంతరాలను విస్మరించి, స్థానిక అభ్యర్థులను పట్టించుకోకుండా సంబంధిత కానిస్టేబుళ్లకు అనుకూలమైన స్థానాలు, సీనియారిటీని అధికారులు కేటాయించారని ఆరోపించారు. జస్టిస్ అభినంద్ కుమార్ షావిలి, జస్టిస్ లక్ష్మీ నారాయణ అలిశెట్టిలతో కూడిన హైకోర్టు ధర్మాసనం తేది 22 అక్టోబర్ 2024న ఆంధ్ర ఉద్యోగులు వేసిన రిట్ పిటిషన్ %బ్రొ (౨=%) నం. 216 ఆఫ్ 2017 ను కొట్టివేసిందని, కానిస్టేబుళ్ల కేటాయింపును కోర్టు సమర్థించిందని, 10 జనవరి 2013 నాటి ప్రొసీడింగ్స్ ప్రకారం వారి సంబంధిత స్థానిక జిల్లాలు, ఆంధ్ర విభజనతో ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌కు చెందినవని, వారు తెలంగాణలో న్యాయబద్ధంగా ఉండలేరని, ఆంధ్రప్రదేశ్‌లోని వారికి కేటాయించిన జిల్లాలకు తక్షణమే తరలించాలని ఆదేశించిందని తెలిపారు. తెలంగాణలో వారి సేవలను కొనసాగించడానికి అనుమతించడంలో అర్హత లేదని నిర్ధారించింది. ఇతర ప్రాంతాల కానిస్టేబుళ్లను మహబూబ్‌నగర్ జిల్లా నుండి తక్షణమే రిలీవ్ చేయాలని లేనిపక్షంలో ఈ విషయాన్ని చీఫ్ సెక్రటరీ, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామన్నారు. బిసి పొలిటికల్ జెఎసి నాయకులు గోనెల శ్రీనివాస్ ముదిరాజ్, అంజన్న యాదవ్, మహిందర్ నాయుడు, రమేష్ సాగర్, బంజారా గిరిజన విద్యార్థి సమాఖ్య రాష్ట్ర ఇంచార్జి సంతోష్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి వేడుక

( నేటి ఫోకస్ న్యూస్) మెదక్ ప్రతినిధి సిహెచ్ దయానంద రెడ్డి / నవంబర్ 11 :

అబ్దుల్ కలం అజాద్ జయంతి వేడుకలు మెదక్ నియోజకవర్గ ఎమ్మెల్యే రోహిత్ రావు క్యాంపు కార్యాలయం లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హాఫిజ్ మొల్సాబ్ ఆధ్వర్యంలో ఘనంగా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో ఆఫీస్ మాట్లాడుతూ.. అబ్దుల్ కలం అజాద్ భారత స్వాత్రంత్ర ఉద్యమం లో పోరాటం చేసారని, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ లో సీనియర్ లీడర్ అని, భారత దేశానికి తొలి కేబినెట్ లొ తొలి విద్యా శాఖ మంత్రి గా పనిచేశారని , పేద విద్యార్థులకు విద్యను అందించాడైనికి ఎడ్యుకేషన్ ఫాండేషన్ స్థాపించడం లొ కీలక పాత్ర వహించారు, కాబట్టి అయన పుట్టినరోజు సందర్బంగా ఈ రోజు మనం ఎడ్యుకేషన్ రోజుగా జరుపుకొంటామని ఆయన తెలిపారు,ఈ కార్యక్రమం లొ మేకల రవి, అశోక్ రెడ్డి ముజీబ్ సలీం సుఫీ, సిరాజ్ దేవులా నాగిరెడ్డి అహ్మద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీలకు ఉచిత న్యూట్రిషన్ పోషణ ఆహార వితరణ

తొర్రూరు(నేటి ఫోకస్ న్యూస్)నవంబర్ 11



పట్టణ కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డెంటల్ సర్జన్ డాక్టర్ మిరాజ్ హీన యాసిన్ పుట్టినరోజును పురస్కరించుకొని సోమవారం లయన్స్ క్లబ్ పెద్ద వంగర ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు ఉచితంగా న్యూట్రిషన్ తో కలిగిన పోషణ ఆహార వితరణ చేశారు.ఈ సందర్భంగా ఏరియా హాస్పటల్ సూపర్డెంట్ డాక్టర్ సుగుణాకర్ రాజు మాట్లాడుతూ పుట్టినరోజు పేద ప్రజల మధ్య జరుపుకోవడం సంతోషకరమన్నారు.అన్నం పరబ్రహ్మ స్వరూపం కావున అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఎంతో గొప్ప కార్యక్రమం అన్నారు. భూమి మీద ఏ దానం చేసిన సంతృప్తి కలగదని ఒక్క అన్నదానానికి చాలు అనే సంతృప్తి కలుగుతుందని వివరించినారు.ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జ్వలిత మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పుట్టినరోజు నాడు ఇలాంటి కార్యక్రమాలు చేయడం వల్ల వారికి భగవంతుని అన్ని రకాలుగా దీవెనలు ఉంటాయని కొనియాడారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ శంకర్,డాక్టర్ ప్రియాంక, పారామెడికల్ ఆఫీసర్ వనాకర్ రెడ్డి, లయన్స్ క్లబ్ పెద్దవంగర అధ్యక్షులు ఎదునూరి శ్రీనివాస్, కార్యదర్శి ఎదునూరి రేణుక, కోశాధికారి రాపోలు శ్రీనివాస్, వైద్య సిబ్బందులు, గర్భిణీ స్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీ గురుకులాల్లో కార్పొరేట్ స్థాయి విద్య

### పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

తొర్రూరు(నేటి ఫోకస్ న్యూస్)నవంబర్ 11





మైనార్టీ గురుకులాల్లో కార్పొరేట్ స్థాయి విద్య అందుతుందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు.మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకుని జాతీయ మైనారిటీ దినోత్సవం సందర్భంగా సోమవారం డివిజన్ కేంద్రంలోని మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ప్రిన్సిపాల్ పసునూరి వనజ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యా వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం చుట్టిన మహనీయుడు అబుల్‌కలాం అని కొనియాడారు.మౌలానా అబుల్ కలాం ఆజాద్ ప్రథమ విద్యాశాఖామంత్రిగా చేపట్టిన సంస్కరణలతో విద్యా రంగం పటిష్టమైందని,ఆయన స్ఫూర్తితోనే కాంగ్రెస్ ప్రభుత్వం మైనారిటీ గురుకులాల్లో కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తుందని తెలిపారు. బాలికల చదువు సమాజానికి వెలుగు అని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం గురుకుల విద్యకు అధిక ప్రాధాన్యతను ఇస్తుందని అన్నారు. గురుకుల విద్యాలయాలను అధునాతనంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి ఒక ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ను నెలకొల్పా బోతుందని పేర్కొన్నారు.రాష్ట్రంలో 1000 కి పైగా గురుకులాలు ఉన్నాయని, ఇందులో చదువుతున్న ఒక్కో విద్యార్థిపై రాష్ట్ర ప్రభుత్వం ఏడాదికి రూ 1,25,000 ఖర్చు చేస్తుందని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొవాలని, భవిష్యత్తులో సమాజ అభివృద్ధిలో భాగం కావాలని విద్యార్థినులకు సూచించారు. ఆడవారికి అవకాశం ఇస్తే ఆకాశమే హద్దుగా అన్ని రంగాల్లో రాణిస్తారని స్పష్టం చేశారు.బాలికలు విద్యను ఆయుధంగా చేసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు.బాగా చదువుకుని పాఠశాలకు,తల్లిదండ్రులకు,దేశానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి ముత్తినేని సోమేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య,వైస్ చైర్మన్ జీనుగా సురేందర్ రెడ్డి,రూరల్ డెవలప్మెంట్ కమిషన్ డైరెక్టర్ వెంకట నారాయణ గౌడ్, ఏఎంసి వైస్ చైర్మన్ గుగులోత్ బట్టు నాయక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంజి విజయపాల్ రెడ్డి,మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్,2వ వార్డు కౌన్సిలర్ తూనం రోజా ప్రభుదాస్, కాంగ్రెస్ నాయకులు నరేందర్ రెడ్డి,మల్లేశం గౌడ్,శ్రావణ్ కుమార్, జేఎల్ కోఆర్డినేటర్ రేణుక, పిజిటి కోఆర్డినేటర్ రూప,టీజీటీ కోఆర్డినేటర్ సునీత, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్డిఓ- ఎమ్మార్వో కి వినతి పత్రాలను అందజేసిన విశ్వబ్రహ్మణ కులస్తులు

### కులగణన సర్వేలో విశ్వబ్రాహ్మణ కుల నామాన్ని చేర్చాలి

తొర్రూరు(నేటి ఫోకస్ న్యూస్)నవంబర్ 11



పట్టణ,మండలం లోని విశ్వబ్రాహ్మణ సంగీయులు రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన కుల గణన సర్వేలో విశ్వబ్రాహ్మణ కుల నామాన్ని చేర్చాలని సోమవారం స్థానిక రెవిన్యూ డివిజన్ అధికారికి,తాసిల్దార్ కి వినతి పత్రాలను అందించడం జరిగింది.ఈ సందర్భంగా విశ్వబ్రాహ్మణ సంగీయులు సంయుక్తంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుల గణన సర్వేలో విశ్వబ్రాహ్మణ సామాజిక వర్గాన్ని అవమానపరిచే విధంగా కులం పేరు ప్రస్తావన లేకుండా సర్వే ఫామ్ లో కేవలం వృత్తులకు సంబంధించిన కోడ్ లు కేటాయించి వర్గీకరణ చేపట్టడం శోచనీయమన్నారు.కుల ప్రాతిపదికన బిసి(బి) సీరియల్ నెం.21 లో విశ్వబ్రాహ్మణులుగా చేర్చి నటువంటి ప్రభుత్వం కులగణన సర్వేలో మాత్రం విశ్వబ్రాహ్మణ పదం తొలగించడం ఎంతవరకు సమంజసమని పేర్కొంటూ ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రభుత్వం ప్రవేశా ఎట్టిన సర్వే ఫారంలో వృత్తి నామాలను తొలగించి విశ్వబ్రాహ్మణ అనే పదాన్ని చేర్చి ఒకే కోడ్ ను కేటాయించాల్సిందిగా ప్రభుత్వాన్ని విశ్వబ్రాహ్మణ సంఘీయులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో చెన్నోజువిజయకుమారాచారి, కల్లూరి నాగేంద్రాచారి, దేవరకొండ శ్రీనివాసాచారి, తంగె ళ్లపల్లి పూర్ణాచారి, సల్వోజు దేవేంద్రాచారి, కల్లూరి కుషాల్,రాగి శ్రీనివాససాచారి, దేవరకొండ కృష్ణ ప్రసాద్,తంగెళ్ల పెల్లి విష్ణు,పోలోజు రామేశ్వరాచారి, పూసాల భాస్కరాచారి,రామగిరి విక్రమ్ శర్మ,ముత్తోజు వినయకుమారశర్మ , అలుగోజు శ్రీధర్, విశ్వబ్రాహ్మణ సంఘ నాయకులు పాల్గొన్నారు.



## పయాణికుల అవసరాల కోసం నూతన బస్టాండ్ షెల్టర్ భవనానికి భూమి పూజ

అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ నవంబర్ 11

అచ్చంపేట నియోజకవర్గం లోని అమ్రాబాద్ మండలం ఎల్లమ్మ పల్లె గ్రామం నుండి ప్రధాన రహదారి ఒక కిలోమీటర్ దూరంలో ఉంటుంది కావున అక్కడ ప్రయాణికులు బస్సుల కోసం వేచి ఉండవలసి ఉంటుంది దానిని గమనించిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ప్రయాణికుల అవసరాల కోసం అదేవిధంగా నీడ కోసం, వర్షాకాలంలో వర్షం నుంచి నడవకుండా ఉండటానికి నూతనంగా బస్టాండ్ షెల్టర్ ను నిర్మాణం కోసం భూమి పూజ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర ఇంటింటా కుటుంబ సర్వేలో ఎన్యూమరేటర్ ప్రతి ఒక్కరు సహకరించాలి..

### ఎక్కడ ఉంటే అక్కడ వివరాలు చెప్పొచ్చు

పెద్ద వంగర (ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు)నవంబర్11

మండలం లోని ఉప్పరగూడెం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే



శనివారం నుండి ప్రారంభమైన సంగతి తెలిసిందే.ఇంటింటికీ ఎన్యుమరేటర్లు వెళ్లి ప్రజల వివరాలు నమోదు చేసుకుంటున్నారు.సమగ్ర సర్వే కోసం రూపొందించిన ప్రశ్నలు ఎక్కువగా ఉండడంతో వివరాలు నమోదు చేయడానికి ఎన్యుమరేటర్లకు ఎక్కువ సమయం పడుతోంది.ఇద్దరే ఉన్న కుటుంబం వద్ద అరగంట టైం పడుతుంటే,ఎక్కువ మంది మెంబర్లు ఉన్న కుటుంబం వద్ద అంతకు మించి టైం పడుతోంది.ఇందులో భాగంగానే ఇంటింటికి వెళ్లి సోమవారం ఉప్పరగూడెం గ్రామంలో ఎన్యూమరేటర్ మేనక వెళ్లి వారి కుటుంబ సభ్యుల పేర్లు వివరాలను అడిగి నమోదు చేస్తున్నారు...

# అంతర్జాతీయ కరాటే పోటీల్లో సత్తా చాటిన రామన్నగూడెం వాసి





## గోల్డ్ మెడల్ సాధించిన కార్తికేయ

తొర్రూర్(నేటి ఫోకస్ న్యూస్)నవంబర్ 11

అంతర్జాతీయ కరాటే పోటీల్లో నెల్లికుదురు మండలంలోని రామన్నగూడెం వాసి సత్తా చాటాడు.రామన్నగూడెం గ్రామానికి చెందిన ఆకుతోట సంతోష్ బాబు శైలజ దంపతుల కుమారుడు ఆకుతోట కార్తికేయతాజాగా గోవా లో జరిగిన అంతర్జాతీయ స్థాయి జూనియర్ లెవెల్ కరాటే పోటీల్లో ప్రతిభ కనబర్చి గోల్డ్ మెడల్ సాధించాడు.ఇంతకుముందు వరంగల్, మహబూబాద్ జిల్లా తొర్రూర్ లో జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో స్వర్ణ పతకం కైవసం చేసుకున్నాడు. హనుమకొండ లోని తేజస్వి పబ్లిక్ స్కూల్ లు ఐదో తరగతి చదువుతున్న కార్తికేయ, పీ ఎస్ పి కళానిలయంలో మాస్టర్ యాకూబ్ పాషా ఆధ్వర్యంలో శిక్షణ పొంది కరాటేలో ఉత్తమ ప్రతిభ పొందారు. ఈనెల 7 నుండి 10 వరకు గోవాలోని పెండెం స్టేడియం మపూస నందు అంతర్జాతీయ స్థాయి పోటీలలో కజకిస్తాన్ పై జరిగిన హోరాహోరీ పోరులో కార్తికేయ విజయం సాధించి గోల్డ్ మెడల్ కైవసం చేసుకున్నాడు. ఈ సందర్భంగా తండ్రి సంతోష్ బాబు మాట్లాడుతూ..సమాజంలో జరుగుతున్న సంఘటనల దృష్ట్యా ఆత్మరక్షణ కోసం కరాటే వైపు ఆసక్తి కనబరుస్తున్నారని తెలిపారు. ఆత్మరక్షణ కోసం చిన్నారులు, యువత కరాటే నేర్చుకోవాలని కోరారు.కరాటే నేర్చుకోవడం వల్ల శారీరక దారుఢ్యం ఏర్పడుతుందన్నారు. నేటి కాలంలో విద్యార్థిలు కరాటే నేర్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు.రామన్నగూడెం గ్రామం నుంచి అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబడడం అభినందనీయమన్నారు. వారి ప్రతిభకు సాన పెడితే అద్భుతాలు జరుగుతాయని తెలిపారు..



## మైనార్టీ గురుకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు

అచ్చంపేట నియోజకవర్గం (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి) ఆర్ భరత్ నవంబర్ 11

అచ్చంపేట పట్టణంలోని మైనారిటీ గురుకుల పాఠశాలలో సోమవారం నాడు మౌలానాఅబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ హాజరైనారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ విద్య ద్వారానే సమాజఅభివృద్ధి సాధ్యమతి, రాష్ట్ర ప్రభుత్వము ఇటీవలే పెంచిన మెస్ ఛార్జీల ద్వారావిద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారంమైనార్టీల అభివృద్ధి కోసం ఎంతగానోఅందుతున్నదని తెలిపారు. ప్రభుత్వముకృషి చేస్తున్న దని, త్వరలోనే 5 ఎకరాలస్థలంలో మైనార్టీ గురుకుల పాఠశాలకు అన్ని హంగులతో కూడిన స్వంత భవనంనిర్మిస్తామని తెలిపారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ భారతీయ విద్య కోసంవిశిష్ట సేవలు అందించారని కొనియా డారు. అందుకే మౌలానా అబుల్ కలాంఆబాద్ జయంతిని జాతీయ విద్యా దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ 6 రాజేందర్, కాంగ్రెస్ నాయకులు అంతటి మల్లేష్, కార్మిలర్లు, మైనార్టీ నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రినిసషల్ కె. యాదగిరి, కోఆర్డినేటర్ చంద్రశేఖర్,ఉపాధ్యాయ సిబ్బంది, పాఠశాల వార్డెడ్ కరీం, ఇతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## 27. 28న కరీంనగర్ నుండి వేములవాడ వరకు మహాపాదయాత్ర జయప్రదం చేద్దాం

### ఈనెల 14న మహా పాదయాత్ర కరపత్రం రిలీజ్

### తెలంగాణ ఉద్యమకారుల ఫోరం వ్యవస్థాపక ఛైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ నవంబర్ 11:



తెలంగాణ ఉద్యమకారులను, కళాకారులను రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం వ్యవస్థాపక ఛైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ అన్నారు. ఈనెల 27. 28న కరీంనగర్ నుండి వేములవాడ వరకు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో మహాపాదయాత్ర ఉంటుందని, మహా పాదయాత్రకు సంబంధించిన కరపత్రాలను ఈ నెల 14న గన్ పార్క్ నాంపల్లి దగ్గర పోస్టర్ ఆవిష్కరణ ఉంటుందని, ఉద్యమకారులు అందరూ హాజరు కావాలని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న తెలంగాణ ఉద్యమకారులు అందరూ హాజరై, ఉద్యమకారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని నెరవేర్చే వరకు పోరాటం చేయవలసిన అవసరం ఉంది అని చెప్పారు.

# ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు

## జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్

మహబూబాద్ ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు నవంబర్ 11

భారతరత్న పురస్కార గ్రహీత, కేంద్ర తొలి విద్యాశాఖ మంత్రి అబ్దుల్ కలాం ఆజాద్ 136 వ జయంతి వేడుకలను జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ విద్యా వ్యవస్థను తీర్చిదిద్దిన వ్యక్తి, పరిపాలన దక్షకుడు మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ అని అన్నారు. 11 ఏళ్లు విద్యాశాఖ మంత్రిగా ఆజాద్ ఎనలేని సేవలు అందించి, జాతీయ విద్యా విధానం అమలు చేశారన్నారు. ఆయన చేసిన సేవలకు గుర్తింపు కానీ ఏటా 11వ తేదీన జాతీయ విద్య దినోత్సవం



నిర్వహిస్తున్నట్లు వివరించారు. స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్న మైనార్టీ వర్గాల్లో మౌలానా అబుల్ కలాం ఆజాద్ అగ్రస్థానంలో నిలుస్తారన్నారు. రచయితగా, కవిగా, తత్వవేత్తగా, విద్యావేత్తగా మరియు రాజకీయవేత్తగా అనేక సేవలందించారన్నారు. ఆజాద్ మైనార్టీ అభ్యున్నతికి చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాస్,జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కార్తీక మాసం సందర్భంగా లక్ష దీపోత్సవం

### ప్రతి సంవత్సరం ఇంత గొప్పగా నిర్వహించడం అభినందనీయం: జంపన్న ప్రతాప్

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ నవంబర్ 11:



న్యూ బోయినపల్లి పెద్దతోకట్ట ఉమా మహేశ్వర ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పవిత్ర కార్తీక మాసం పురస్కరించు కొని లక్ష దీపోత్సవ కార్యక్రమము నిర్వహించారు. ఈ సందర్భం గా ఆలయంలో శివుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ హాజరై లక్షదీపోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ప్రతి ఏడు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో లక్షదీపోత్సవం నిర్వహించడం అభినందనీయమని ప్రశంశించారు. ఈ సందర్భముగా స్థానిక మహి లాలూ ఉచిత కుట్టు శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయాలనీ కోరారు. వారం రోజుల్లో కుట్టు శిక్షణ కేంద్రం ఏర్పాటు చేస్తానని జంపన ప్రతాప్ హామీచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ముప్పిడి మధుకర్, వీఆర్ హాస్పిటల్ ఎండి నందకిషోర్, ముకేశ్ యాదవ్, స్థానిక మహాళలు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన తండాల్లో కొనసాగుతున్న కులగణ సమగ్ర సర్వే

అచ్చంపేట నియోజకవర్గం (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి) ఆర్ భరత్ నవంబర్ 11

అచ్చంపేట మండలంలోని కన్యతండా గ్రామంలో జరుగుతున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా హౌస్ లిస్టింగ్ సర్వే ప్రక్రియను స్థానిక అధికారులతో కలిసి అచ్చంపేట యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేతావత్ చందర్ నాయక్పరిశీలించారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఇంటికి స్టిక్కర్ వేయాలని హౌస్ లిస్టింగ్ సర్వే అనంతరం చేపట్టనున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ఏ ఒక్క కుటుంబాన్ని కూడా విడిచిపెట్టవద్దని, అన్ని కుటుంబాల సమగ్ర వివరాలు సేకరణ చేయాలని



ప్రజలు ఎలాంటి అపోహలకు పోవద్దని వివరాలు గోప్యంగా ఉంచుతారని తెలిపారు. ఈ సర్వేను గ్రామ ప్రజలు సహకరించాలని చెప్పారు సర్వే నిర్వహణ పకడ్బందీ ఏర్పాట్లు చేయడం జరిగిందని ఒక్క ఇంటిని కూడా వదలకుండా సర్వే చేయాలని నిర్వహణకు ఎన్యుమరేటర్లు రవి ,గ్రామ పంచాయతీ కార్యదర్శి భగవాన్. ఆశవర్కర్.శిల్ప తెలిపారు...కన్యతండా కాంగ్రెస్ పార్టీ నాయకులు చత్రు. సోమ్లా. భారతి. సుఖీ తదితరులు పాల్గొన్నారు.